దుండగులను అరెస్టు చేయాలి

లింగుపల్లిలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీబీఎఫ్ కార్యదర్శి శంకర్

మిరుదొడ్డి, ఏప్రిల్ 2 : ప్రజా యుద్ధనౌక గద్దరన్న పై కాల్పులు జరిపిన దుండగులను అరెస్టుచేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ (డీబీఎఫ్) కార్యదర్శి పెద్ద లింగన్న గారి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం లింగుపల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్‌పై కాల్పులు జరిపిన దుండగులను శిక్షించడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కాల్పులు జరిపిన దుండగులపై సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 6న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బాల్‌నర్సయ్య, నర్సింహులు, మహేశ్, రాజు, భిక్షపతి, బాల్‌రాజు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలి

మిరుదొడ్డిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై పరశురాములు, కమలాకర్‌రెడ్డి మండలో బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య, రమేశ్, సాయి కుమార్, రాజయ్య, కుమార్, రాజు పాల్గొన్నారు.

మిరుదొడ్డి, ఏప్రిల్ 2 : రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారాలని మిరుదొడ్డి ఎస్సై బి.పరుశురాములు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మిరుదొడ్డి టౌన్‌లో నైపుణ్య ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పల్లెల్లోని యువకులు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టి సమాజానికి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య, రమేశ్, సాయి కుమార్, రాజయ్య, కుమార్, రాజు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

ధూళిమిట్టలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 2: మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాలతో పాటు నర్సాయపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సన్న బియ్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేపట్టిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు సింహాచలం మధుసూదన్, అబ్బుల్ గపూర్ రహీం, మాజీ జడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిలు, మేక మల్లేశం, నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, నాచగోని వెంకట్‌గౌడ్, చెట్కూరి కమలాకర్, ఊట్ల శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల మనోహర్ పాల్గొన్నారు.

వర్గల్‌లో...

వర్గల్,ఏప్రిల్2: మండలంలోని ఆయా గ్రామాల్లోని రేషన్‌షాపుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్నబియ్యాన్ని అధికారులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో .

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 2 : సిద్దిపేట భారత్‌నగర్‌లోని రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ప్రారంభించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, తహసీల్దార్ సలీం మియా, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

అంబులెన్స్ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ మురళి

గజ్వేల్, ఏప్రిల్ 2: అంబులెన్స్ డ్రైవర్లు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ మురళి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద అంబులెన్స్ డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన కల్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహన ఫిట్‌నెస్‌ను రోజూ చూసుకోవాలని, రోగులు లేని సమయంలో సైరన్ వినియోగించరాదన్నారు. వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు దగ్గనే ఉంచుకోవాలని, బీమా కలిగి ఉండాలన్నారు. దవాఖాన ఎదురుగా అంబులెన్స్‌లు పార్కింగ్ చేయరాదన్నారు.

మైక్ సెట్, డ్రమ్స్ అందజేత

పాఠశాలకు మైక్‌సెట్,డ్రమ్స్ అందజేసిన 1991-92 పూర్వ విద్యార్థులు

చేర్యాల, ఏప్రిల్ 2 : పట్టణంలోని పెద్దమ్మ గడ్డ ఉన్నత పాఠశాలలో (1991-92) చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.30వేల విలువైన మైక్‌సెట్, డ్రమ్స్, గజ్జలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల విద్యార్థులకు తమవంతు ఏదైనా సహాయం చేయాలని మైక్‌సెట్ తదితర సామగ్రి అందజేసినట్లు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం, పూర్వ విద్యార్థులు తాటికొండ పంచాక్షరి, వంగర వేణుగోపాల్, వీరబత్తిని రమేశ్, బూరగోని తిరుపతిగౌడ్, ఇప్పకాయల భాస్కర్, కాసు రవి, కొంగరి శ్రీధర్, పుట్టరాజు, దొంతి భాస్కర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మారెడ్డి రామలింగారెడ్డి

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 2 : కాంగ్రెస్ సర్కార్ రైతులకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మారెడ్డి రామలింగారెడ్డి డిమండ్ చేశారు.సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించు కోవడంలేదని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని కోరుతూ ఈ నెల 7న కలెక్టర్ ఎదుట నిరసన తెలుపుతామన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందిస్తామన్నారు. సమావేశంలో మల్లిఖార్జున్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,రాజేశం, లక్ష్మణ్, యాదంరావు, తిరుమల్‌రెడ్డి,భూపాతిరెడ్డి, వెంకట్,రాంరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్ఈ

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 2 : మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా (ఎస్ఈ) బాధ్యతలు స్వీకరించిన పి. వెంకట్‌రెడ్డి కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ ఎం. మనుచౌదరిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. ఈ సందర్భంగా వేసవిలో ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

పురుగుల మందుతాగి యువకుడి ఆత్మహత్య

గజ్వేల్, ఏప్రిల్ 2: పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని బూరుగుపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్(40)కు ఏడేండ్ల క్రితం సిద్దిపేటకు చెందిన లావణ్యతో వివాహం జరిగింది. వీరికి కూతురు. ఐదేండ్లుగా మానసికంగా ఇబ్బంది పడుతూ మద్యానికి బానిసయ్యాడు. భార్య లావణ్య రెండేళ్ల క్రితం అత నిపై డౌరీ కేసు పెట్టడంతో కోర్టు చుట్టూ తిరుగుతున్నాడు. మానసికంగా ఇబ్బంది పడుతూ భార్య కాపురానికి రాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వంపై నిరసన వెల్లువ

- జిల్లా వ్యాప్తంగా సీఎం, ప్రభుత్వ దిష్టిబొమ్మలు దహనం
- విద్యార్థులు, సీపీఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్

చేర్యాలలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

చేర్యాల, ఏప్రిల్ 2 :పెట్టుబడిదారుల మాయలోపడి కాంగ్రెస్ సర్కారు విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టు చేయడం, కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని, హెచ్‌సీయూ భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్‌మావో డిమాండ్ చేశారు.హెచ్‌సీయూ భూముల వేలం, కేసుల నమోదు తదితరవాటిని పై బుధవారం సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయూకి సంబంధించిన 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకి వదిలివేయాలని, భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. సీపీఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్‌కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, నాయకులు పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, కాశెట్టి ఆంజనేయులు, కొంగరి శ్రీధర్, బియ్య సిద్దులు, శనిగరం కిష్టయ్య పాల్గొన్నారు.

కొమురవెల్లిలో...

కొమురవెల్లి, ఏప్రిల్ 2 : హెచ్‌సీయూ భూముల వేలం పాట ఆపాలని, ప్రశ్నించిన విద్యార్థులు, సీపీఎం నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులకు నిరసనగా కొమురవెల్లిలోని పోలీస్‌బొమ్మ చౌరస్తా వద్ద సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో చేయడంతో పాటు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు బి.కృష్ణా రెడ్డి, ఉల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, సార్ల యాదయ్య, కనుగుల రాజు, తాడూరి నరేశ్, మ్యాకల కృపాకర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శులు తాడూరి భరత్, కర్రోళ్ల లెనిన్‌రాజ్, కొమ్ము చందు, సాయి, సమీర్ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో ప్రభుత్వ దిష్టిబొమ్మతో రాస్తారోకో చేస్తున్న సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు

సిద్దిపేటలో..

సిద్దిపేట, ఏప్రిల్ 2 : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని, విద్యార్థులు, సీపీఎం నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అన్నారు. సిద్దిపేట కొత్త బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శశిధర్, సత్తిరెడ్డి, రవికుమార్, ప్రశాంత్, శిరీష, రవీందర్‌రెడ్డి, అభిషేక్ భాను పాల్గొన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, ఏప్రిల్ 2: సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని, భూములు యూనివర్సిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని, విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్. ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, నాయకులు స్వామి, అహ్మద్, శ్రీనివాస్‌గౌడ్ , అరవింద్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఫ్లకార్డులతో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

దుబ్బాకలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

సిద్దిపేటలో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

ఐలయ్య, రాజు, ప్రవీణ్, శ్రీనివాస్, వెంకటేశ్, ఆంజనేయులు, సంతోష్ పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, ఏప్రిల్2: హెచ్‌సీయూ భూములు కాపాడేందుకు శాంతియుతంగా విద్యార్థులు నిరసన చేపడితే వారిపై పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని సీపీఎం దుబ్బాక మండల కార్యదర్శి నవీన మండిపడ్డారు. విద్యార్థుల అక్రమ అరెస్టును నిరసిస్తూ దుబ్బాకలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సాధిక్, ప్రశాంత్, శ్రీనివాస్‌గౌడ్ , అరవింద్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌లో నిరుద్యోగ కళాకారుల నిరసన

హుస్నాబాద్‌లో నిరసన తెలుపుతున్న కళాకారులు

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 2: ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని కోరుతూ నిరుద్యోగ కళాకారులు హుస్నాబాద్‌లోని అంబేద్కర్‌విగ్రహం ఎదుట బుధవారం ఆట, పాటలతో నిరసన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిరుద్యోగులైన కళాకారులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పడమే కాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పెట్టిన విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మర్చిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ కళాకారుల సమైక్య అధ్యక్షుడు తాడూరి సురేశ్, ఉపాధ్యక్షుడు పొన్నాల అశోక్, ప్రధాన కార్యదర్శి కొడమంజ రవీందర్, కళాకారులు గడిపె చిన్న, కళ్లెం లక్ష్మణ్, కందారపు చంద్రమౌళి, గజ్జల వినోద, గొల్లపల్లి వినోద పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

అలయన్స్ క్లబ్ నూతన గవర్నర్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 2 : సిద్దిపేట అలయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అలయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్‌గా ఈశ్వర్ చరణ్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్‌గా ఆత్మరాములు, సౌత్ మల్టీపుల్ వైస్ చైర్మన్‌గా అంజయ్య ఎన్నికయ్యారు.అనంతరం ప్రభుత్వ దవాఖాన వద్ద అన్నదానం చేశారు. క్లబ్ సభ్యులు బాలచంద్రం,సోమ శివకుమార్,వైకుంఠం పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

సిద్దిపేటలో చల్లి వేంద్రాన్ని ప్రారంభిస్తున్న న్యాయమూర్తి సాయిరమాదేవి

గజ్వేల్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజమౌళి, సీఐ సైదా

సిద్దిపేట టౌన్,ఏప్రిల్ 2 : చల్లివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి అన్నారు.సిద్దిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన చల్లి వేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసుల నిమిత్తం వచ్చే కక్షిదారులు దాహార్తిని తీర్చుకోవడానికి చల్లివేంద్రం ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో జడ్జిలు స్వాతి రెడ్డి,మిలింద్ కాంబ్లె,చందన,తరణి,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్దన్‌రెడ్డి,కోర్టు సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, ఏప్రిల్ 2: పట్టణానికి వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, సీఐ సైదా అన్నారు. బుధవారం ఇందిరాపార్కు చౌరస్తాలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. వేసవిలో చలివేంద్రాలు ప్రయాణికులు ఉండే ప్రదేశాల్లో ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఆర్యవైశ్య సంఘం నేత శివకుమార్ పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళి

చేర్యాలలో సర్వాయి పాపన్న వర్ధంతి నిర్వహిస్తున్న కేజీకేఎస్, గౌడ సంఘం నాయకులు

సిద్దిపేటలో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లిలో పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

కోహెడ: బస్వపూర్‌లో పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

కొమురవెల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు, కార్యకర్తలు

నారాయణరావుపేటలో పాపన్నగౌడ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నర్సాయపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ శ్వేత

ఆకునూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ శ్వేత

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 2: కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో 'దళారుల పాలవుతున్న ధాన్యం' అనే కథనం ఈ నెల 1వ తేదీన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో ప్రచురితం కావడంతో జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఐకేపీ అధికారులను ఆదేశించడంతో బుధవారం మద్దూరుతో పాటు నర్సాయపల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నర్సాయపల్లిలో చేర్యాల ఏఎంసీ చైర్‌పర్సన్ నల్ల నాగుల శ్వేత, మద్దూరులో వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఏవో రామకృష్ణ, ఏపీఎం బాబురావు, సీసీలు ప్రేమలత, సిద్ధిమల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్లేశం, జక్కిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, ఊట్ల శ్రీధర్‌రెడ్డి, శనిగరం సత్యనారాయణ, ముస్త్యాల మనోహర్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

చేర్యాల మండలంలో.

చేర్యాల, ఏప్రిల్ 2 : మండలంలోని ఆకునూరు, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్‌పర్సన్ నల్లనాగుల శ్వేత ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మెరుగు కృష్ణాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏపీఎం ప్రకాశం, నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు, ఐకేపీ క్లస్టర్ సీసీలు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌టౌన్: ధాన్యంకొనుగోలు కేంద్రా న్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో రామ్మూర్తి

హుస్నాబాద్‌లో...

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 2: హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రామ్మూర్తి ప్రారంభించారు. జిల్లాగ్రంథాలయ సంస్థచైర్మన్ కేడం లింగమూర్తి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్‌చైర్మన్ బంక చందు, సింగిల్‌విండోచైర్మన్ బొలిశెట్టి శివయ్య, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండోవైస్‌చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య పాల్గొన్నారు.

వ్యాపారి ఇంట్లో అగ్నిప్రమాదం

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 2 : వ్యాపారి ఇంట్లో అగ్నిప్రమాదం సంభవించి భారీగా ఆస్తి నష్టం జరిగిన ఘటన సిద్దిపేటలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం..మారుతీనగర్‌కు చెందిన కొబ్బరి బొండాల వ్యాపారి బెల్లకొండ వెంకటేశ్వర్‌రావు ఇంటికి తాళం వేసి ఊరికివెళ్లాడు. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగాయి. మంటలు ఎగిసి పడుతుండటంతో చుట్టు పక్కల వారు భయాందోళనకు గురయ్యారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు ముందుగా యువకులు ప్రయత్నించినా లాభం లేకుండా పోయింది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చి భారీ స్థాయిలో ఎగిసి పడుతున్న మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో ఇంటి ఆవరణలో నిలిపి ఉన్న కారు,3 బైక్‌లు ,ఇంట్లో సామగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. ఇంటి పెంట్ హౌస్‌లో నిద్రిస్తున్న వెంకటేశ్వరరావు బంధువుకు స్వల్పంగా గాయాలయ్యాయి.

ఆర్యవైశ్యులు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత

జగదేవపూర్ , ఏప్రిల్ 2: ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించడంతో పాటు చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించాలని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాలువ సుజాత అన్నారు. బుధవారం జగదేవపూర్ మండల ఆర్యవైశ్య సంఘం మండల కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డితో కలిసి ఆమె హాజరయ్యారు. జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు సమక్షంలో వైశ్యసంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షుడిగా గాచిగుళ్లపల్లి వెంకటేశం, మహిళా విభాగం అధ్యక్షురాలిగా అమరనాగజ్యోతి, యువజన విభాగం అధ్యక్షుడిగా రామకృష్ణ, సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా అమర శ్రీనివాస్, మహిళా ప్రధాన కార్యదర్శిగా రజిత, మండల గౌరవ అధ్యక్షుడిగా రాము, పట్టణ కోశాధికారిగా వల్లాల వెంకటేశ్, మహిళా కోశాధికారిగా అమర మేఘమాల ప్రమాణ స్వీకారం చేశారు. ఆర్యవైశ్యసంఘం నాయకులు, ఏఎంసీ డైరెక్టర్ హరినాథ్, వెంకటయ్య, మహేందర్, మడిపడగ చంద్రశేఖర్, రావికంటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

బెజ్జంకి, ఏప్రిల్ 2: ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో జయదేవ్ ఆర్యా కూలీలకు సూచించారు. మండల కేంద్రంతోపాటు ముత్తన్నపేటలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీలకు కనీసం రూ.300 పడేవిధంగా చూడాలని, ఇబ్బంది కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రవీణ్, ఏపీవో రాజబాబు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

కూలీలతో మాట్లాడుతున్న జయదేవ్‌ఆర్యా

పింఛన్ కోసం పండుటాకుల పడిగాపులు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 2: ప్రభుత్వం అందించే ఆసరా పింఛన్ల కోసం మండుటెండలో వృద్ధులు పడిగాపులు కాస్తున్నారు. ప్రతి నెలా మొదటి వారంలో చెల్లించాల్సిన పింఛన్ కొన్ని నెలలుగా నెలాఖరున చెల్లిస్తున్నారు. మార్చికి సంబంధించిన పింఛన్ డబ్బులు మార్చి 28, 29వ తేదీల్లో ఆలస్యంగా పడ్డాయి. 30, 31వ తేదీల్లో వరుస సెలవుదినాలు కావడంతో బీపీఎంలు పింఛన్ డబ్బులు పంచలేదు. మంగళవారం, బుధవారంలో బీపీఎంలు పింఛన్ డబ్బులు పంచుతుండడంతో వృద్ధులు ఒక్కసారిగా పోస్టాఫీసుల వద్దకు చేరుకొని మండుటెండలో పడిగాపులుకాశారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

గౌరాయపల్లిలో మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

క